ప్రజాశక్తి

శుక్రవారం 31 జనవరి 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

15 రోజుల్లో వర్కింగ్ ప్లాన్

- విశాఖ ఉక్కు పటిష్టమే మా లక్ష్యం : కేంద్ర మంత్రి హెచ్‌డి కుమారస్వామి
- రూ.35 వేల కోట్ల అప్పులు తీరడంపై దృష్టిపెట్టాం
- సమస్యలను పరిష్కరించండి : ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతల విజ్ఞప్తి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో/ ఉక్కునగరం

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఎంతో గొప్ప చరిత్ర ఉందని, ప్రాణత్యాగాలతో ఈ కర్మాగారం ఏర్పాటైందని, ఈ క్రమంలో దీన్ని పటిష్టపరచడంపైనే దృష్టి సారించామని.. 15 రోజుల్లో వర్కింగ్ ప్లాన్ రూపొందిస్తామని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి.కుమారస్వామి అన్నారు. గురువారం విశాఖ ఉక్కు పరిశ్రమలో కేంద్ర ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, స్టీల్ అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సందర్భంగా కుమారస్వామి పలు విషయాలను ప్రస్తావించారు. ప్లాంట్ విస్తరణ కోసం బ్యాంకుల నుంచి చేసిన అప్పులు భారంగా మారాయని తెలిపారు. రూ.35 వేల కోట్ల మేర అవి పేరుకుపోయాయన్నారు. ప్రైవేటీకరణ జరగకుండా దీన్ని రివైవ్ చేసేందుకే తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇక్కడ కార్మికుల ఇబ్బందులు తమకు తెలుసని, ప్రస్తుతం వచ్చిన ప్యాకేజీ ఎలా వినియోగించాలో ప్లాన్ తయారు చేస్తున్నామని, దీంట్లో భాగంగానే ప్లాంట్‌లో తాము పర్యటించామని మంత్రి తెలిపారు. 3 నెలల్లో జీతాల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ ఏడాది జులై నాటికి 3వ బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభిస్తామన్నారు. చైనాతో భారత్‌ను పోటీకి నిలిపే సత్తా వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ఉందని తాము నిర్వహించిన సమీక్షల్లో తెలిసిందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి

2030 నాటికి దేశీయ స్టీల్ ఉత్పత్తి లక్ష్యం 300 మిలియన్ టన్నులు

2030 నాటికి దేశీయ స్టీల్ ఉత్పత్తిని 300 మిలియన్ టన్నులకు తీసుకెళ్లాలనేదే కేంద్రం లక్ష్యమని కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస వర్మ ఈ సమీక్షలో వెల్లడించారు. ప్లాంట్ ఎదుర్కొనే సమస్యలపై తమకు అవగాహన ఉందని, కార్మికులు సహకరించాలని కోరారు.

ఉన్నత స్థాయి సమీక్షలో పాల్గొన్న ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు, కార్మికులు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల పాటు ఎలాంటి పన్నులూ లేకుండా ప్లాంట్‌కు సాయపడాలని కోరారు. నాలుగు నెలలుగా జీతాల్లేక అవస్థలు పడుతున్నామని తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు.

మహిళా కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న లోకనాథం

అధిష్టాన్ (బ్రాండిక్స్) కార్మికుల ఆందోళన

- పని సమయం పెంపు చట్టవిరుద్ధం : సిఐటియు
- మహిళల నిరసనకు దిగొచ్చిన యాజమాన్యం

వార్త మెయిన్‌లో..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

- అమల్లోకి ఎన్నికల ప్రవర్తనా నియమావళి
- రిటర్నింగ్ అధికారి హరేంధిర ప్రసాద్

మాట్లాడుతున్న హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ, విశాఖ కలెక్టరేట్

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనుందని, దీనికి సంబంధించిన అన్ని రకాల ప్రక్రియలనూ అధికార యంత్రాంగం మొదలు పెట్టిందని విశాఖ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం గురువారం నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు. 24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రాంతాల్లో

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

రాజకీయపరమైన పోస్టర్లు, ఫొటోలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో భాగంగా గురువారం డిసిపి అజిత, జిల్లా రెవెన్యూ అధికారి, సహాయక రిటర్నింగ్ అధికారి బిహెచ్.భవానీ శంకర్‌లతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నామినేషన్ల ప్రక్రియ, నోడల్ అధికారుల నియామకం, పోలింగ్ స్టేషన్లు తదితర అంశాలను సూక్ష్మంగా వివరించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఉత్తరాంధ్ర పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లు ఆర్ఒలుగా, డిఆర్ఒలు ఎఆర్ఒలుగా వ్యవహరిస్తారని చెప్పారు.

3 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 3 నుంచి నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఆ రోజు నుంచి అన్ని ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల వరకు కలెక్టర్ కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. 10వ తేదీ సాయంత్రం 3 గంటలతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందని, 11న పరిశీలన, 13న ఉపసంహరణ ప్రక్రియ జరుగుతుందన్నారు. 27వ తేదీ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. మార్చి 3వ తేదీన కౌంటింగ్ ప్రారంభమవుతుందని, 8వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని కలెక్టర్ వివరించారు. జనరల్ అభ్యర్థులు రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఫారం-26 ద్వారా అఫిడవిట్ సమర్పించాలన్నారు. అనుమతుల జారీకి సంబంధించి కలెక్టరేట్‌లో సింగిల్ విండో డెస్కును అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. సాధారణ ఎన్నికల మాదిరిగానే ఇప్పుడు కూడా అన్ని రకాల నిబంధనలు అభ్యర్థులకు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

ఓటర్లు 21,555, పోలింగ్ కేంద్రాలు 123

2024 డిసెంబర్ 30న వెలువరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తుది ఓటర్ల జాబితా ప్రకారం ఆరు జిల్లాల పరిధిలో 21,555 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. వారిలో పురుష ఓటర్లు 12,948, మహిళా ఓటర్లు 8,607 మంది ఉన్నారన్నారు. అర్హత కలిగిన వారు నామినేషన్ ప్రక్రియ ముగియడానికి పది రోజుల ముందు వరకు అనగా జనవరి 31వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర పరిధిలో 123 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సమకూరుస్తున్నామని చెప్పారు.

ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణకు 23 బృందాలు

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ట అమలుకు చర్యలు తీసుకున్నామని, దానిలో భాగంగా వివిధ స్థాయి అధికారులతో కూడిన 12 ఎంసిసి బృందాలను నియమించామని కలెక్టర్ చెప్పారు. అలాగే మండలానికి ఒకటి చొప్పున 11 ఫ్లైయింగ్ స్క్వాడ్ బందాలను ఏర్పాటు చేశామని అన్నారు. జివిఎంసి అదనపు కమిషనర్, జెడ్‌పి సిఇఒ, భీమిలి, విశాఖపట్నం ఆర్‌డిఒలను నోడల్ అధికారులుగా నియమించినట్లు వెల్లడించారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : లిటిల్ ఏంజెల్స్ స్కూల్ యాజమాన్యం అక్రమంగా తొలగించిన కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని ప్రైవేట్ కాలేజెస్, స్కూల్ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి వై.రాజు డిమాండ్ చేశారు. గురువారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లిటిల్ ఏంజెల్స్ స్కూల్ యాజమాన్యం వద్ద బస్ డ్రైవర్స్‌గా పనిచేస్తున్న కెవి.రమణ, రెడ్డి, ఎస్ఎన్.రావులను తాగి వచ్చారనే నెపంతో తొలగించడం తగదన్నారు. అంతేగాకుండా రిటైర్ అయిన కార్మికులకు టెర్మినల్ బెనిఫిట్స్ ఇవ్వకుండా సదరు యాజమాన్యం చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తోందన్నారు. కార్మికులు మాట్లాడుతూ 25 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులకు ఎక్కువ జీతం ఇవ్వాల్సి వస్తుందని చెప్పి కొత్త కార్మికులచే తక్కువ జీతంతో పని చేయించుకునే ఉద్దేశంతో ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తూ ఉద్యోగులను తొలగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్స్ కార్మికులు ఎం.నాగరాజు, జి.త్రినాథ్, పల్లా రామారావు, ఎం.శివకుమార్, బోర గోవింద, సంగమేశ్వరరావు, జగదీష్ పాల్గొన్నారు.

'కార్మికులను 62 ఏళ్ల వరకూ కొనసాగించాలి'

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జివిఎంసిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను 60 సంవత్సరాలు ముగిసినందున విధుల నుంచి నిలుపుదల చేయడం సరికాదని, ప్రభుత్వ ఆదేశాల మేరకు 62 సంవత్సరాలు వరకు వారిని కొనసాగించాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు డిమాండ్ చేశారు. డెత్, రిటర్మెంట్, సిక్ పోస్టులు వెంటనే ఇవ్వాలన్నారు. లేకుంటే సమ్మె తప్పదని హెచ్చరించారు. యూనియన్ విశాఖ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి, అధ్యక్షులు టి.నూకరాజు, ముద్దాడ ప్రసాద్, గొలగాని అప్పారావు, జెఆర్.నాయుడు, గణేష్, సత్యవతి, ఇ.ఆదినారాయణ, ఎం.ఈశ్వరరావు, రమణ, అనిల్, వెంకటరావు, శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

బీచ్ రోడ్డులో విఎంఆర్‌డిఎ కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విఎంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్.విశ్వనాథన్ గురువారం ఉదయం బీచ్ రోడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా యుహెచ్ 3 హెచ్ యుద్ధ హెలికాప్టర్ మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించి మిగిలిఉన్న పనులను ఒకటి, రెండు రోజుల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ పనులను కూడా అన్ని విధాలా పూర్తి చేయాలన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

మెప్మా ఆర్‌పిలు భారీ మానవహారం

జివిఎంసి గాంధీ విగ్రహ సమీప రోడ్డులో మానవహారం చేపట్టిన మెప్మా ఆర్‌పిలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ మెప్మా ఆర్‌పిలు గురువారం భారీ మానవహారం చేపట్టారు. తొలుత గాంధీ మహాత్ముని వర్ధంతి సందర్భంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మహాత్మునికి ఎపి మెప్మా ఆర్‌పి ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన నివాళ్లర్పించారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచార సమయంలో చేసిన వాగ్దానం నెరవేర్చాలని గాంధీ మహాత్ముని సాక్షిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.మణి మాట్లాడుతూ ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేస్తామని, కనీస వేతనాలు అమలు చేస్తామని, వేతనాలు వ్యక్తిగత అకౌంట్‌లో జమ చేస్తామని ఇచ్చిన హామీని చంద్రబాబు నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అమలు జరగనటువంటి ఈ మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్‌ను జివిఎంసి పరిధిలో అమలు చేస్తామని పీడీ సత్యవేణి చెప్తారని, అటువంటి సర్క్యులర్ అమలు ఆలోచనే లేదని ఎడిసి రమణమూర్తి చెబుతున్నారని, ఈ రకంగా రెండు రకాల మాటలు అధికారుల నుంచి రావడంతో ఆర్‌పిలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారికి వినతిపత్రం ఇవ్వగా ఆమె సానుకూలంగా స్పందించారన్నారు. అనంతరం మానవహారం నిర్మించారు. తమ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లీశ్వరి, లత, ఝాన్సీ, సత్య, వరలక్ష్మి, లక్ష్మి, జయ, ఆదిలక్ష్మి, సన్యాసమ్మ, జ్యోతి రాణి, రత్నాలు, సన్యాసమ్మ, విశాలాక్షి, హిమబిందు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి హీరో మోటోకార్ప్ డెస్టినీ 125

వాహన ఆవిష్కరణ కార్యక్రమంలో అతిథులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హీరో మోటోకార్ప్ నూతనంగా రూపొందించిన సరికొత్త డెస్టినీ 125 మోడల్‌కు చెందిన మూడు వాహనాలను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం రీజనల్ డైరెక్టర్ వరా రవీంద్ర ఆవిష్కరించారు. గురువారం ఉదయం మద్దిలపాలెం సమీపంలోని శ్రీ హర్ష ఆటోమొబైల్ షోరూమ్‌లో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హీరో సంస్థ ఎన్నో ఏళ్లుగా పేద, మధ్య తరగతి వారికి అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ధరల్లో వాహనాలను అందిస్తోందన్నారు. ఈ నూతన వాహనం వినియోగదారులను ఆకర్షిస్తుందని తెలిపారు. అనంతరం హీరో మోటో కార్ప్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అవినాష్ మాట్లాడుతూ ఈ నూతన డెస్టినీ 125 కుటుంబ సమేతంగా ప్రయాణించడానికి అనుకూలంగా రూపొందించబడిందని అన్నారు. శ్రీ హర్ష మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ డెస్టినీ 125 వాహనాలను అత్యాధునిక హంగులతో మార్కెట్‌లోకి విడుదల చేసామన్నారు. ఆసక్తిగల వినియోగదారులు తమ షోరూమ్‌కు వచ్చి టెస్ట్ రైడ్ చేసి వాహన నాణ్యతను పరిశీలించవచ్చునని అన్నారు. ఈ వాహనం 125 సిసి సెగ్మెంట్‌లో ప్రతి లీటర్ పెట్రోల్‌కు 59 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని, పొడవైన సీట్‌తో విశాలమైన డిక్కీ స్పేస్ కలిగి ఉందని అన్నారు. ఈ వాహన శ్రేణిలో డెస్టినీ 125 విఎక్స్ ఎక్స్ షోరూం ధర రూ.82,950, డెస్టినీ 125 జెడ్ ఎక్స్ రూ.91,800, డెస్టినీ 125 జెడ్ ఎక్స్ ప్లస్ ప్రారంభ ధర రూ.92,800గా ఉందన్నారు. కార్యక్రమంలో హీరో మోటోకార్ప్ ప్రొడక్ట్ స్ట్రాటజీ సీనియర్ మేనేజర్ రాజీవ్ రంజన్, టెస్టింగ్ సేల్స్ మేనేజర్ రామరాజు, ఫైనాన్స్ మేనేజర్ సుదర్శన్‌రావు, శ్రీ హర్ష మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాజు పాల్గొన్నారు.

మాంగనీస్ ఓర్ హ్యాండ్లింగ్‌లో

విశాఖ పోర్టు సరికొత్త రికార్డు

విశాఖ పోర్టు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, ఎంవిపి.కాలనీ

విశాఖపట్నం పోర్టు సరుకు నిర్వహణలో మరో ఘనతను సాధించింది. విఎస్‌పిఎల్ బెర్త్ (ఈస్ట్ క్యూ 8) వద్ద ఈ నెల 29న ఎమ్‌విఎంబి ఎ వివా నౌకలో 22,746 మెట్రిక్ టన్నుల మాంగనీస్ ఓర్ లోడింగ్‌ను పూర్తి చేయడం ద్వారా పోర్టు ఈ నూతన రికార్డు నెలకొల్పింది. తద్వారా గత ఏడాది ఆగస్టు 4న ఎమ్‌వి సోనాక్షి నౌకలో ఈస్ట్ క్వే-7 వద్ద 22,359 మెట్రిక్ టన్నులు లోడ్ చేయడం ద్వారా నెలకొల్పిన రికార్డును తిరగరాసింది. బోత్ర షిప్పింగ్ సర్వీసెస్ ఏజెన్సీ చేపట్టిన ఈ మాంగనీస్ హ్యాండ్లింగ్ ద్వారా తక్కువ సమయంలో అధిక సామర్థ్యంతో కార్గో హ్యాండ్లింగ్ సాధ్యమైందని అధికారులు తెలిపారు. ఈ రికార్డు విశాఖపట్నం పోర్టు సమర్థత, నిర్వహణ సామర్థ్యాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NARSIPATNAM
EP 49/2020 IN OS 71/2015

Between:
Avireddy Mohan Rao . . . DHr/Plaintiff
And:
Bathina Srinu . . JDR/Defendant

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషన్‌లో డిక్రీ బాకీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తము పై జడ్జిమెంటు డేటారు (J.Dr) యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని **తేదీ: 25-02-2025న** వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం **తేదీ: 25-02-2025న ఉదయం 10-30 ని॥లు నుండి సాయంత్రం గం. 5.00 మధ్య** సమయంలో వేలం వేయుదురు. కావున వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి గల వారు పై తేదీన, పై తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొన వచ్చునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE OF PROPERTY

అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం, కోటవురట్ల రెవెన్యూ పరిధిలో గల కోటవురట్ల గ్రామంలో గవ్వావారివీధిలో సర్వేనెం.93 Extent 233 Sq.yds built up area 456 Sq. Feets RCC Slab House, Electrical Service bearing No. 1800 and 1811 is Joint property of JDr/Defendant with in the Kotavratla Subregistrer office and Bounded by
East : Remaining Land of Bathina Srinu & Govinda
West : Panchayathi Road
South : Remaining Land of Bathina Srinu & Govinda
North : Site of Gavva Varahalu
DHR Value : Rs. 5,00,000/-
Ameen Value : Rs. 5,00,000/-
Market Value : 17,42,800/-

K.V.RAMANA & K.A.NAIDU
Advocate, Narsipatnam
Cell : 9490060362

కుష్టు వ్యాధి నివారణ వారోత్సవం

ప్రజాశక్తి -మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) డివిఎల్ విభాగం ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నివారణ వారోత్సవాలను గురువారం జిమ్సర్ ప్రో వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి.గీతాంజలి ప్రారంభించారు. ఈ సందర్భంగా గీతం డెర్మటాలజీ విభాగం అధిపతి డాక్టర్ బివి.రామచంద్ర మాట్లాడుతూవ్యాధి లక్షణాలను గుర్తిస్తే తక్షణమే సరైన చికిత్స ద్వారా నివారించవచ్చన్నారు. జిమ్సర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఉచిత చర్మవ్యాధుల పరీక్షా శిబిరాలను నిర్వహిస్తున్నామని, భీమిలిలోని గీతం ఆరోగ్య కేంద్రంలోనూ ఈ సేవలను స్థానికులు వినియోగించు కోవచ్చన్నారు. డివిఎల్ విభాగం వైద్య నిపుణుడు డాక్టర్ రాహుల్‌రెడ్డి పాల్గొన్నారు.

పద్మనాభం : కుష్టువ్యాధి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా లెప్రసీ మిషన్ డిసిఒ గురునాథరెడ్డి ఆధ్వర్యంలోమండలంలోని పొట్నూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు

డిఎల్ఇడి పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పెంపు

ప్రజాశక్తి - ఆరిలోవ : 2023 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి డిఎల్ఇడి థర్డ్ సెమిస్టర్ రెగ్యులర్, ఫెయిలైన విద్యార్థుల పరీక్ష రుసుమను అపరాధ రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో చెల్లించేందుకు ఈనెల 31 వరకు గడువు పొడిగించినట్టు జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 ఆలస్య రుసుముతో 4 వరకు సంబంధిత ప్రిన్సిపాళ్లకు చెల్లించ వచ్చన్నారు.

నేడు నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -గాజువాక. : జివిఎంసి గాజువాక జోన్ పరిధిలోని పలు వార్డుల్లో ఈనెల 31న శుక్రవారం నీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని సంబంధిత జివిఎంసి జోనల్ అధికారులు తెలిపారు. ఆరవ జోన్ పరిధిలోని సుందరయ్యకాలనీలోని 10 ఎంజిడి మంచినీటి శుద్ధి ప్లాంట్‌ను శుభ్రం చేయనున్న నేపథ్యంలో దీని పరిధిలోని 64, 65, 70, 71, 72, 73, 74, 76 వార్డుల్లో మంచినీటి సరఫరా నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు.

మంచినీటి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 59వ వార్డు ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరును స్థానిక కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కోరమండల్ సిఎస్ఆర్ డిప్యూటీ మేనేజర్ ఎస్ వెంకటరమణ, సీనియర్ ఆఫీసర్ ఉమా.మహేష్, కాలనీ అధ్యక్షులు వీరన్న రెడ్డి, ఒమ్మి ఈశ్వరరావు, రాజు, రమేష్, జనసేన నాయకులు నాగబాబు, రాజు, కోలా రాము, అజయ్ పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు సిహెచ్ నాగలక్ష్మి రచించిన 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్' పుస్తకాన్ని గురువారం విద్యా సంస్థల ఛైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆవిష్కరించారు.పుస్తక రచయిత నాగలక్ష్మిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు

ప్రతి అక్షరం-ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

అనుభవం కలిగిన
సబ్ ఎడిటర్
కావలెను

ప్రజాశక్తి కార్యాలయం
ప్లాట్ నెం.3, జి.బ్లాక్, ఆటోనగర్, ఇండస్ట్రియల్ పార్క్,
వడ్లపూడి, ఎ.ం.వి.పి.అపార్ట్‌మెంట్ ప్రక్కన
విశాఖపట్నం-530046
ఫోన్ : 9491570765

అలరించిన స్టూడెంట్స్ ఫెస్ట్

• రెండో రోజూ అదే జోష్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎస్ఎఫ్ఐ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ అంబేద్కర్ అసెంబ్లీ హాల్ వేదికగా మూడు రోజులపాటు తలపెట్టిన స్టూడెంట్స్ ఫెస్ట్ రెండో రోజైన గురువారమూ అలరించింది. ఈ సాంస్కృతిక సంబరానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చారు. కళాకారుల ఆటపాటలతో వేదిక దద్దరిల్లింది. సంప్రదాయ జానపద నృత్యాలతో విద్యార్థినులు ఆకట్టుకున్నారు. సినిమా, ఫోక్ సాంగ్స్‌కు విద్యార్థులు వేసిన స్టెప్పులు అదిరి పోయాయి. బాడీ బిల్డింగ్ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫెస్ట్ నేపథ్యాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు వివరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు జి.అజయ్, నాయకులు పల్లవి, రాము, సౌమ్య, వెంకటరమణ, శశి, సాయితేజ పాల్గొన్నారు.

ఆటాపాటలతో సందడి చేస్తున్న విద్యార్థులు

ఫెస్ట్‌ను తిలకించేందుకు హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

భూ నిర్వాసితులకు ఇళ్ల కేటాయింపులో
ఇంకెన్నాళ్లు నిర్లక్ష్యం?

• కెవిపిఎస్ ఆధ్వర్యాన భూ బాధిత రైతుల ఆందోళన

ప్రజాశక్తి - ఆరిలోవ : ప్రభుత్వ అవసరాల కోసం తమ వద్ద నుంచి తీసుకున్న భూములకు పరిహారంగా ఇస్తామన్న ఇళ్ల కేటాయింపులో ఏళ్ల తరబడి నిర్లక్ష్యం తగదని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు, భూబాధిత రైతుల ప్రతినిధి సియ్యాద్రి పైడితల్లి మండిపడ్డారు. భూనిర్వాసిత రైతులకు ఇళ్ల కేటాయింపులో జాప్యాన్ని నిరసిస్తూ గురువారం కుల వివక్ష పోరాట సమితి (కెవిపిఎస్) ఆధ్వర్యంలో కొమ్మాది, బక్కన్నపాలెం, వేపగుంటపాలెం రైతులు స్థానిక చినగదిలి, విశాఖ రూరల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. భూములు కోల్పోయిన రైతులకు ఇళ్ల మంజూరు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు, భూబాధితుడు సియ్యాద్రి పైడితల్లి మాట్లాడుతూ 50 ఏళ్ళ క్రితం రైతుల నుంచి తీసుకున్న భూములకు నేటికీ ఎటువంటి నష్టపరిహారం గానీ, ఇళ్ల కేటాయింపు లేకపోవడందారుణమన్నారు. తక్షణం స్పందించకుంటే తహశీల్దారు కార్యాలయం వద్ద నిరవధిక దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.అప్పలరాజు, రైతులు సోములమ్మ, అర్జునరావు, ఎస్.అప్పారావు, పైడమ్మ, బంగార్రాజు, గౌరమ్మ పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

పంచ గ్రామాల భూ సమస్య పరిష్కార చర్యలపై హర్షం

ప్రజాశక్తి - ఆరిలోవ :ప్రతిపక్ష ఎన్నికల హామీగా మిగిలిపోతున్న పంచగ్రామాల భూసమస్య పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానికులు, టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం పెదగదిలి కూడలి వద్ద టిడిపి నాయకులు, స్థానికులు పాల్గొని ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేసుకున్న ఇళ్లకు యాజమాన్య హక్కులు, పంచగ్రామాల సమస్యకు పరిష్కారమార్గంగా తీసుకు వచ్చిన జిఒ 30పై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. దీనిపై కృషి చేసిన వెలగపూడి రామకృష్ణబాబుకు కృతజ్ఞతలు తెలిపారుకార్యక్రమంలో టిడిపి నాయకులు బుడుమూరు గోవిందు, గాడి సత్యం, గాడు అప్పలనాయుడు, పోలారావు, మూది అప్పారావు, భరత్, యల్లమిల్లి సురేష్, మజ్జి రమణి, బాదరు బాలరాజు, దువ్వి తాతారావు పాల్గొన్నారు.

చంద్రబాబు, ఎన్‌టిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

ఆనందపురం : ఇచ్చిన హామీని నిలబెట్టుకుని పంచగ్రామాల భూసమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడంపై భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు హర్షం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ సాకారకోబోతోందన్నారు .సిఎం చంద్రబాబు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, సింహాచలం దేవస్థానం ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

దాడి కేసులో యువకుడు అరెస్ట్

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు చేపలుప్పా డ, పుక్కెళ్లపాలెం గ్రామానికి చెందిన వాసుపల్లి నవీన్‌పై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన అదే గ్రామానికి చెందిన పుక్కెళ్ల దానును స్థానిక పోలీసులు గురువారం అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. సిఐ సుధాకర్ కథనం ప్రకారం, వాసుపల్లి నవీన్‌కు, పుక్కెళ్ల దాసుకు ఏర్పడ్డ మనస్పర్ధలు బుధవారం రాత్రి ఇరువురి మధ్య కొట్లాట జరిగింది. ఈ క్రమంలో నవీన్‌పై కత్తితో పుక్కెళ్ల దాసు దాడికి పాల్పడ్డాడు. దాడిలో నవీన్ వీపు, తొడభాగంలో తీవ్ర గాయాలు కాగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం విశాఖ కెజిహెచ్‌కు రిఫర్ చేశారు. బాధితుడు నవీన్ ఫిర్యాదు మేరకు దానును అరెస్ట్ చేశారు.ఎస్ఐ జి.హరీష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగోవార్డు కాపులుప్పాడ, వైఎస్ఆర్ కాలనీ హనుమాన్ దేవాలయం సమీపంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న శ్రీహరిపురం, మల్కాపురానికి చెందిన సిరిముళ్ళ సంతోష్ (26) గురువారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.సిఐ సుధాకర్ కథనం ప్రకారం డిప్లొమా పూర్తి చేసిన మృతుడు సంతోష్ ఐఎన్ఎస్ కళింగ, ఎంటిఎస్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. మరో యువకుడు దుర్గా యశ్వంత్‌సాయితో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరేసుకుని సంతోష్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి అచ్చయ్యమ్మ ఫిర్యాదు మేరకు రైటర్ ఎ.అప్పలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

కేంద్ర మంత్రుల కాన్వాయ్‌లో ప్రమాదం

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ స్టీల్‌ప్లాంట్ సందర్శనకు వచ్చిన కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి, సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ ప్రయాణించే కాన్వాయ్‌లో ప్రమాదం చోటుచేసుకుంది. విశాఖ విమానాశ్రయం నుంచి స్టీల్‌ప్లాంట్‌కు వెళ్లే క్రమంలో మార్గమధ్యలో షీలానగర్ వద్ద జాతీయ రహదారి వద్ద యూటర్న్ తీసుకుంటుండగా, మంత్రి కాన్వాయ్ వెనకన్నున్న సెక్యూరిటీకి చెందిన రెండు వాహనాలు ఢీకొనగా, వీటిల్లో మాజీ ఎంపీ .జీవీఎల్ నరసింహారావు కారు కూడా ప్రమాదానికి గురైంది. అయితే ఈ ఘటనలో కార్లు స్వల్పంగా ధ్వంసమయ్యాయే తప్ప, ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. తర్వాత యథావిధిగా మంత్రుల పర్యటన కొనసాగింది. గాజువాకలో వీరికి కూటమి శ్రేణులు ఘనస్వాగతం పలికి, చిన్నపాటి సందడి చేశాయి.

రాజమహేంద్రవరం జైలుకు 200 మంది ఖైదీలు

ప్రజాశక్తి - ఆరిలోవ : రాష్ట్ర జైళ్లశాఖ డిఐజి ఆదేశాల మేరకు విశాఖ కేంద్రకారాగారం నుంచి సుమారు 200 మంది ఖైదీలను రాజమహేంద్రవరం కారాగారానికి తరలించే ప్రక్రియను మంగళవారం నుంచి ప్రారంభించారు. విశాఖ సెంట్రల్‌జైలులో 950 మంది ఖైదీలకు మాత్రమే మౌలిక వసతులు ఉండగా, నాలుగేళ్లుగా రెండు వేలమందికి పైగా ఉంటున్నారు. దీంతో ఖైదీలను పర్యవేక్షణకు జైలు అధికారులకు, సిబ్బందికి ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఇటీవల కేంద్రకారాగారంలో వరుస ఘటనలు, ఆరోపణలు ఎదురౌతున్న నేపథ్యంలో 200 మంది ఖైదీలను రాజమండ్రి జైలుకు తరలించాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు 60 మందిని రాజమహేంద్రవరం జైలుకు తరలించామని, సోమవారానికి 200మందికి అక్కడకు పంపించే ప్రక్రియను పూర్తి చేస్తామనిపర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -మధురవాడ : మధురవాడ విద్యుత్ సబ్‌స్టేషన్ పుడా కాలనీ 11కెవి ఫీడర్‌లో నిర్వహణ, మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఎపిఇపిడిసిఎల్ మూడవ జోన్ ఆపరేషన్స్ విభాగం డిఇఇ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. పోర్ట్ కాలనీ, ఎన్జీవో కాలనీ, శుద్దగెడ్డ ఏరియా, వాంబే కాలనీ, శ్రీనివాస్ నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గిరిధర్

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : భవిష్యత్తులో అన్ని సివిల్‌కేసులతోపాటు రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులన్నీ మధ్యవర్తిత్వం ద్వారా రాజీ మార్గంలో పరిష్కారమౌతాయని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ అన్నారు. గురువారం సుప్రీంకోర్టు మధ్యవర్తిత్వ కమిటీ సభ్యులు జిల్లా కోర్టు సందర్శనకు వచ్చిన సందర్భంగా జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదుల గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో గిరిధర్ మాట్లాడుతూ, ఇకపై చెక్ బౌన్స్, భూతగాదాలు, మనీ రికవరీ దావాలు, ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ వంటి అన్ని కేసులు ముందుగా మధ్యవర్తిత్వ కమిటీల వద్దకే ముందుకు వెళతాయన్నారు. ఈ సందర్భంగా మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారంలో మెళకువలను న్యాయవాదులకు మీడియేషన్ కన్సల్టేషన్ జాతీయ శిక్షకులు రతన్‌తార, సన్యాసిరావు వివరించారు కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, ఎం. వెంకటశేషమ్మ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బెవరా సత్యనారాయణ, న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ లాయర్సు, న్యాయవాది సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బ్రాండిక్స్‌లో పని గంటలు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : సిఐటియు

నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి-రాంబిల్లి :అచ్యుతాపురం ఎస్ఇజెడ్ పరిధిలోని బ్రాండిక్స్ యాజమాన్యం ఫిబ్రవరి 1 నుండి ఎ, బి షిఫ్ట్ కార్మికులకు అర్థగంట పని పెంపు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడు నాయుడు, మండల కన్వీనర్ చందక రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వేలాదిమంది మహిళా కార్మికుల మీద పని భారం మోపేందుకు యాజమాన్యం ఈ నిర్ణయం చేసిందన్నారు. అరగంట పని పెంచొద్దని యాజమాన్యానికి కార్మికులు చెప్పిన వినడం లేదని, ఇష్టం లేకపోతే రిజైన్ చేసి వెళ్లిపోండి అంటూ బెదిరించినట్లు కార్మికులు కన్నీరుమున్నీరవుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న కార్మికులు నాలుగు గంటలు రానుపోను ప్రయాణం చేయవలసి వస్తుందని, ఇప్పుడు అర్థగంట పెంచితే, ఇంటికి చేరుకునేసరికి రాత్రి రెండు అవుతుందన్నారు. యాజమాన్యానికి వర్క్ ఆర్డర్లు ఉన్నప్పుడు, సిబ్బందిని పెంచుకోవాల్సింది పోయి, ఈ విధంగా పని ఒత్తిడి పెంచి మానసికంగా, అనారోగ్యంపాలగా ఇబ్బంది పెట్టడం తగదని పేర్కొన్నారు. 8 గంటల పని విధానం మాత్రమే అమలు చేయాలని, లేకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.రాంబాబు, వై రాము పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్

ప్రజాశక్తి -భీమునిపట్నం : విప్పాడ, దివీస్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్ అందజేశారు. అమనాం జెడ్‌పి హైస్కూల్‌లో 34 మందికి, పోలిపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో 63 మందికి, మహారాజుపేట జెడ్‌పి హైస్కూల్‌లో 48 మంది విద్యార్థులకు ఆయా పాఠశాలల హెచ్ఎంల ద్వారా స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో సిఎస్ఆర్ మేనేజర్ డి సురేష్‌కుమార్, ప్రతినిధులు శ్రీనివాస్, నరసింహారావు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

- ఎన్నికల ప్రచారంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి విజయగౌరి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో అవిరళ కృషి చేస్తానని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిడిఎఫ్ కోరెడ్ల విజయగౌరి అన్నారు. బుధవారం విశాఖ నగరంలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ ఓటర్లను కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, అడ్‌హక్ పద్ధతిలోనే అన్ని స్థాయిల్లో ప్రమోషన్ ఛానల్ ఓపెన్ చేయాలని, జిఒ117, సిపిఎస్ రద్దు, కస్తూర్బా, మోడల్‌స్కూల్స్ జ్యోతీబాపూలే గురుకులాల్లో కాంట్రాక్టు ఉపాధ్యాయులకు కనీస వేతనాల అమలు, కాంట్రాక్టు లెక్చరర్లకు జిఒ 114 అమలు వంటి సమస్యలపై కృషిచేస్తానన్నారు. ఆర్థికపరమైన బకాయిలు, పిఆర్‌సిపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఇప్పటికే శాసనమండలిలో నిజాయితీ, నిబద్ధతతో కలిసి పనిచేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలకు మద్దతుగా నిలిచేందుకు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానం నుంచి తొలిసారిగా మహిళనైన తనకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాము ఉప్పాడ, సీనియర్ నాయకులు వైఎఆర్‌కె. ప్రసాద్, ఐద్వా , ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు

విశాఖ కలెక్టరేట్ :ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి గురువారం కంచరపాలెం జోన్ పరిధిలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ గౌరి మాట్లాడుతూ రాజకీయపార్టీల మద్దతుతో గెలిచిన వారు ఆయా పార్టీలకు అంటకాగుతుండగా, ధనబలంలో విజయం సాధించిన వారు వారి ఆస్తులు, సంస్థలను పెంచుకోవడానికి పనిచేస్తారే తప్ప, నమ్మి ఓటేసిన ఉపాధ్యాయ, అధ్యాపకులకు న్యాయం చేసిందేమీ లేదన్నారు. చివరకు ప్రైవేటు సంస్థలు తరపున గెలిచిన వారైనా తమ పరిధిలోని టీచర్ల కోసం ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై శాసనమండలిలో పిడిఎఫ్ సభ్యులు మాత్రమే పోరాడుతున్నారని, పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రాము, బి.పద్మ,బి.ఈశ్వరమ్మ, ఎస్ శ్రావణ్, ఓ.అప్పారావు,ఎం. ఈశ్వరరావు,కె. వెంకటరావు, ఎస్.సోమేశ్వరరావు, శ్రీనివాస్, కె. సత్యనారాయణ, యువజన,మహిళ, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

కంచరపాలెం జోన్‌లో ఎన్నికల ప్రచారంలో పిడిఎఫ్ అభ్యర్థి విజయగౌరి

భీమిలిలో ప్రచారం చేస్తున్న డాక్టర్ గంగారావు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరిని గెలిపించండి

భీమునిపట్నం :ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వివిధ ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరిని గెలిపించాలని కోరుతూ సిపిఎం, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు కోరారు.గురువారం స్థానిక కస్తూర్బా, చిట్టివలస జెడ్‌పి హైస్కూల్‌లో ఉపాధ్యాయ ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై శాసన మండలిలో మాట్లాడి, పోట్లాడేవారు కేవలం పిడి ఫ్ ఎమ్మెల్సీలు మాత్రమేనన్నారు. ప్రచారం జివిఎంసిలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ డాక్టర్ బి.గంగారావు, సిఐటియు జోన్ కన్వీనర్ ఆర్ఎస్ఎన్ మూర్తి, నాయకులు ఎస్ అప్పలనాయుడు, ముద్దాడ రాము ఉన్నారు

నేడు రామారావు మాస్టారు ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-పద్మనాభం : సొంతూరులో, అదీ చదువుకున్న పాఠశాలలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి, అదే బడిలో ఉద్యోగ విరమణ చేసిన అరుదైన గౌరవాన్ని సబ్బం రామారావు మాస్టారు దక్కించుకున్నారు. మండలంలోని కె.కొవ్వాడలో గ్రామంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన సబ్బం సింహాచలం, గంగమ్మలకు ఏకైక పుత్రుడిగా సబ్బం రామారావు మాస్టారు1963 ఆగస్టు 8న జన్మించారు 1968 నుంచి 1975 వరకు ఒకటి నుంచి 7వ తరగతి వరకు ప్రాథమికోన్నత విద్యను అభ్యసించి,.1975 నుంచి 1978 వరకు విజయనగరం జిల్లా అలమండ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో హైస్కూల్ విద్య పూర్తి చేశారు.1979 నుంచి 1980వరకు చోడవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్, విశాఖపట్నం ఎవిఎన్ కాలేజీలో 1980-83లో బిఎ డిగ్రీ, 1983-85 భీమవరం డిఎన్ఆర్ కాలేజీలో ఎంఎ పూర్తి చేశారు. 1986-87లో తమిళనాడు అన్నామలై వర్సిటీలో దూరవిద్యావిధానంలో బిఇడి పూర్తిచేసి 1995 వరకు విశాఖపట్నంలో ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేశారు. 1995లో సొంతూరు కె.కొవ్వాడలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయునిగా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి, 2021 వరకు అదే పాఠశాలలో పనిచేసారు. 2002 నుంచి 2009 వరకు అదే పంచాయతీలోని పి.కొవ్వాడలోనూ, తర్వాత 2015 వరకు పెంట గ్రామంలోనూ, తర్వాత మళ్లీ సొంతూరులో పాఠశాలకు బదిలీ అయి, ఈనెల 31న ఉద్యోగ విరమణ వరకు అక్కడే ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తించారు. 1992 ఏప్రిల్ నెలలో విజయనగరం జిల్లా వేపాడ మండలం వావిలపాడు గ్రామానికి చెందిన వేణితో వివాహం కాగా, వీరికి వెంకటచిన్మయ్, దీక్షిత్ ఇద్దరు కుమారులు. వారు హైదరాబాద్, బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు.

సబ్బం రామారావు

నేడు వెంకటస్వామి రెడ్డి ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-మాధవధార : విశాఖపట్నం పోర్ట్‌అథారిటీలో ఫైర్‌సర్వీస్, మెరైన్ డిపార్ట్మెంట్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న చిన్నిపిల్లి వెంకటస్వామిరెడ్డి ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. విశాఖపట్నం అల్లిపురం బంగారుమెట్ట ప్రాంతానికి చెందిన వెంకటస్వామి 1965లో చిన్నిపిల్లి పోలిరెడ్డి, అప్పలకొండ దంపతులకు జన్మించారు. ఏడో తరగతి వరకు ప్రాథమిక విద్యాభ్యాసం డాబాగార్డెన్స్ ప్రేమ సమాజంలోనూ, ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి వరకు హైస్కూల్ విద్యను రైల్వే స్కూల్లో పూర్తి చేశారు. విశాఖ బివికె కాలేజీలో సిఇసి గ్రూపులో ఇంటర్ పూర్తిచేసిన ఆయన, 1986లో విశాఖపట్నం పోర్ట్‌లో ఫైర్‌మెన్‌గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. డిసిపిఒగా, సీనియర్ డిసిపిఒగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఆపరేటర్‌గా ఉద్యోగ విరమణ చేయనున్నారు. విశాఖపట్నం హెచ్‌పిసిఎల్‌లో ఫైర్ బ్లాస్ట్ జరిగినప్పుడు అందించిన సేవలకు గాను ఉత్తమ ఫైర్‌మ్యాన్‌గా అప్పటి పోర్ట్ చైర్మన్ నుంచి అవార్డును అందుకున్నారు. పోర్టు అభివృద్ధిలో భాగంగా యునైటెడ్ పోర్ట్అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)లో సభ్యులుగా ఉంటూ అనేక పోరాటాల్లో పాల్గొన్నారు..ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే పేదలకు ఉచితంగా నిత్యావసరాలు, బియ్యం పంపిణీ వంటిఅనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి మన్ననలు పొందారు.ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని వెంకటస్వామి రెడ్డి వెల్లడించారు. ఆయనకు భార్య శివపార్వతి, ఇద్దరు అబ్బాయిలు, ఒక కుమార్తె ఉన్నారు.


చిన్నిపిల్లి వెంకటస్వామిరెడ్డి, శివపార్వతి దంపతులు

వైసిపి మహిళా విభాగం విశాఖ అధ్యక్షురాలిగా రమణికుమారి

ప్రజాశక్తి -మాధవధార : వైసిపి మహిళా విభాగం విశాఖపట్నం అధ్యక్షురాలిగా సీనియర్ నేత పేడాడ రమణి కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైసిపి జగన్మోహన్ రెడ్డి, శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, విశాఖ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి,ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు, ఇతర ముఖ్యనేతలకు ధన్యవాదాలు తెలిపారు.

పేడాడ రమణికుమారి

క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం

పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న డాక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి- మధురవాడ : విశాఖపట్నం జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ పూర్ణేంద్రబాబు ఆదేశాలతో మధురవాడ టీబీ యూనిట్ పరిధిలోని 40 మంది క్షయవ్యాధిగ్రస్తులకు నాల్కో సౌజన్యంతో గురువారం ఏడు వస్తువులతో కూడిన పౌష్టికాహార ప్యాకెట్లును పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, క్షయవ్యాధిగ్రస్తులు నిర్దేశించిన మందులను క్రమబద్ధంగా పౌష్టికాహారం తీసుకుంటే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని, నాల్కో ఇచ్చిన పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్‌వైజర్ వీరబ్రహ్మం, సిహెచ్ఒ సౌభాగ్యమణి, పిహెచ్ఎన్ సత్యవతి, సురేష్, అనూష పాల్గొన్నారు

భూగర్భంలోకి ఫార్మా వ్యర్థ జలాలు

వియాష్ లైఫ్ సైన్సెస్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-పరవాడ

పరవాడ రాంకీ ఫార్మసిటీలో ఫార్మా కంపెనీలు వ్యర్థ జలాలను డ్రైనేజీ వాటర్‌తో కలిపి పైపుల ద్వారా గెడ్డల్లోకి విడుదలు చేస్తున్నాయి. గురువారం వియాష్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ యునిట్-2 ఫార్మా కంపెనీలో పైపులైన్ పగిలి వ్యర్థ రసాయనికి జలాలు భారీ ఎత్తున లీక్ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. కాలుష్యం వెదజల్లుతున్న ప్రాంతాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వియాష్ లైఫ్ సైన్సెస్ ఫార్మా కంపెనీ పైపులైన్ గుండా వ్యర్థ జలాలను పరవాడ మల్లోడు గెడ్డలోకి విడుదల చేస్తోందని తెలిపారు. గెడ్డలోని డ్రైనేజీ వాటర్‌తో కలిసి పరవాడ పెద్ద చెరువులోకి వ్యర్థ రసాయనాలు ప్రవేశించడంతో చుట్టూ పక్కల గ్రామాలకు తీవ్ర కాలుష్యంతో వెదజల్లుతుందని పేర్కొన్నారు. దీనికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. కాలవలు, చెరువుల్లో వదిలేయడం వలన భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, సమీపంలోని గ్రామాల ప్రజలు తీవ్ర కాలుష్యంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విపరీతమైన దుర్వాసన, భరించ లేని కాలుష్యం వల్ల ప్రజలు అనేక అనారోగ్యాల పాలవుతున్నారని, ఇటీవలే భరిణికం గ్రామంలో ఫార్మా కంపెనీలు పొల్యూషన్ కారణంగా భూగర్భ జలాలు కలుషితమై డయేరియా ప్రబలిందని తెలిపారు. ఫార్మా కంపెనీల పొల్యూషన్ కారణంగా ఈ ప్రాంత ప్రజలకు కేన్సర్ వ్యాపిస్తుందని, పశువులు ఈ నీరు తాగి అనారోగ్యం పాలవుతున్నాయని చెప్పారు.

మాట్లాడుతున్న సిఐటియు నేత గనిశెట్టి

వ్యర్థ జలాలు పంపించే పైపులు

శిథిల రోడ్లు విషయంపై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కొణతాల

శిథిల రోడ్లకు తక్షణమే మరమ్మతులు

ప్రజాశక్తి-అనకాపల్లి : శిథిలమైన రహదారులకు మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అనకాపల్లి మండలం బగులువాడ, మాటూరు, సిహెచ్ఎన్ అగ్రహారం గ్రామాలలో అధికారులతో కలిసి గురువారం ఎమ్మెల్యే పర్యటించారు. ఆయా గ్రామాలలో క్వారీలు, క్రషర్ల వలన శిథిలమైన రహదారులను పరిశీలించి, మైనింగ్ వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై తహసిల్దార్ విజయకుమార్, మైనింగ్ అసిస్టెంట్ జియాలజిస్ట్ పురుషోత్తమ నాయుడు, ఆర్ఐ శ్రీనివాసరావు, సర్వేయర్ మురళి, ఎస్సై రవికుమార్, పంచాయతీరాజ్ డి ఈ వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఏఈ ప్రభుతో చర్చించారు. సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు తయారు చేయమని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, జనసేన నాయకులు గంగుపాం జగదీష్, బంటు రవి, సేనాపతి రవి, ఉప్పులూరి అప్పలనాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి బిటి దొర మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ మతోన్మాద శక్తులు పెచ్చురిల్లుతున్నాయన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. గాంధీ కళలు కన్న దేశం నేడు చేజారి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చేయడం లేదన్నారు. అన్ని తరగతుల సమస్యలపైనా, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన కార్యాచరణపైనా రాష్ట్ర మహసభల్లో చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.రాము, ఇ.దేముడు, టి.శంకర్, జె,ఈశ్వరరావు, జె.పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఇంటర్ విద్యార్థులకు 'మానవ విలువలు' పరీక్ష

ప్రజాశక్తి-సబ్బవరం : ఇంటర్ ప్రధమ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి1న శనివారం నైతిక, మానవ విలువలు పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ పివిఎన్.మూర్తి తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు శనివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 3న సోమవారం పర్యావరణ విద్య పరీక్ష జరుగుతుందని, ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు తప్పక హాజరు కావాలని, లేకుంటే ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతను పరిగణనలోకి తీసుకోవడం జరగదని స్పష్టం చేశారు.

పౌర హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-దేవరాపల్లి : పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని రైవాడ ఎస్సీ కాలనీలో గురువారం పౌర హక్కులపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రతిపాదికపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని తెలిపారు. రాజ్యాంగం ప్రతి పౌరునికి రక్షణ కవచంలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగిరెడ్డి సతీష్, సోషల్ వెల్ఫేర్ అధికారులు దాసరి రమేష్, జి.గంగు నాయుడు, స్థానిక నాయకులు చల్లా లక్ష్మి నాయుడు, కెఎస్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-వడ్డాది : బాల్య వివాహాలు చట రీత్య నేరమని జిల్లా బాలల పరిరక్షణ సమితి ప్రతినిధి డి.లోవరాజు అన్నారు. బుచ్చయ్య పేట మండలం వడ్డాదిలో అంగన్వాడి సెక్టర్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ అమ్మాయిలకు కనీస 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరం పూర్తి అయిన తర్వాత వివాహాలు చేయాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు పాల్పడినా, అమ్మాయిలను ఇతర దేశాలకు ఎగుమతులు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ పుష్పవతి, సూపర్వైజర్ రాజరాజేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయపూర్-విశాఖ హైవే పనుల అడ్డగింత

పనులను అడ్డుకుంటున్న రైతులు

ప్రజాశక్తి-సబ్బవరం

రాయపూర్ -విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ హైవే జాతీయ రహదారి- 130 నిర్మాణ పనులను సబ్బవరం పంచాయతీకి చెందిన రైతులు గురువారం అడ్డుకున్నారు. సబ్బవరం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 109లో 15 ఎకరాల 30 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న పెదనాయుడు చెరువు మీదుగా ఈ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు. ఈ రహదారి నిర్మాణం వల్ల సుమారు రెండు ఎకరాల 60 సెంట్లు చెరువు గర్భం రోడ్డు పనుల్లో పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు కింద 96 ఎకరాల ఆయుకట్టు పొలం ఉందని, సబ్బవరం, పెదనాయుడుపాలెం, చిన్నయ్యపాలెం, ఆదిరెడ్డిపాలెం, తవ్వవాని పాలెం గ్రామాలకు చెందిన రైతులకు చెరువు ఆయుకట్టు కింద పొలాలు ఉన్నాయని తెలిపారు. చెరువు గర్భంలో సుమారు రెండు ఎకరాల 60 సెంట్లు రోడ్డులో కలుస్తుండడంతో చెరువు ఆయకట్టు పొలాలకు సాగునీరు తగ్గే అవకాశం ఉందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో స్థానిక ఇరిగేషన్ ఏఈ రామలక్ష్మణకు రైతులు ఫిర్యాదు చేయగా, ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని చేరదీశారు. ఇరిగేషన్ ఈఈ సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు ఇరిగేషన్ చెరువు భూమిని ఎట్టి పరిస్థితుల్లోనూ హైవేకి ఇవ్వకూడదని నిర్ణయించారని రైతులు చెబుతున్నారు. హైవే పనులు శరవేగంగా జరుగుతున్నాయని, అయినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెదనాయుడు చెరువు భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు కోటాన అప్పారావు, గొర్లి అచ్చంనాయుడు, సబ్బవరపు సత్యనారాయణ, శ్రీను, సబ్బవరపు నాగభూషణం, శివ, కొండబాబు, గోపాలకృష్ణ, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలతో అధిక ఆదాయం

ప్రజాశక్తి-కె.కోటపాడు

రైతులు ఉద్యాన పంటలపై ఆసక్తి చూపించి అధిక ఆదాయాన్ని పొందాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్‌రావు అన్నారు. మండలంలోని కె.సంతపాలెంలో రైతులు పండిస్తున్న వివిధ రకాల కూరగాయల పంటలను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూరగాయలు పండించిన రైతులకు ప్రభుత్వం అనేక రాయితీలు అందిస్తుందన్నారు. మండలంలోని కె.సంతపాలెం, ఆర్లే, సూదివలస, కింతాడ, చోడవరం మండలం అడ్డూరు, సబ్బవరం మండలం వంగలి, అమృతపురం గ్రామాలను వెజిటబుల్ క్లస్టర్‌గా గుర్తించడం జరిగిందని చెప్పారు. తెగుళ్ల సోకని మేలైన కూరగాయ విత్తనాలను రైతులకు సరఫరా చేస్తామన్నారు. మల్చింగ్, డ్రిప్పు పద్ధతిలో సాగు చేసి రైతులు ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. పందిరి జాతి కూరగాయల పెంపకానికి ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందని చెప్పారు. ఒక్కో సమయంలో కూరగాయలకు సరైన మద్దతు ధర లేనప్పుడు వాటి ద్వారా పచ్చళ్ళు, పొడులు తయారీకి మహిళలకు శిక్షణ ఇస్తామని, మార్కెటింగ్ శాఖ ద్వారా వాటికి మార్కెట్ సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. సేంద్రీయ పద్ధతులలో కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం ఆధార్ తరహాలో 14 అంకెలతో కూడిన ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తుందని, అది రైతు గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవన అధికారి ప్రభాకరరావు

జాతీయ బీచ్ వాలీబాల్ రిఫరీగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయ బీచ్ వాలీబాల్ పోటీల రిఫరీగా అనకాపల్లికి చెందిన జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు భీశెట్టి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈనెల 28 నుండి ఫిబ్రవరి 14 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రిషికేష్ వద్ద ఉన్న శివపురి లో జరిగే 38వ జాతీయ స్త్రీ, పురుషుల బీచ్ వాలీబాల్ పోటీలకు ఆయనను రెఫరీగా నియమించారు. శ్రీనివాసరావును ఆహ్వానపు రెఫరీగా నియమించడం పట్ల వాలీబాల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పివిజిఆర్.నాయుడు (గణబాబు), కార్యదర్శి భగవాన్ దాస్ హర్షం వ్యక్తం చేశారు. అనకాపల్లి శాసనసభ సభ్యుడు కొణతాల రామకృష్ణ, దాడి రత్నాకర్, జార్జ్ క్లబ్ సోదర సంక్షేమ సంఘం, అనకాపల్లి వాలీబాల్ క్రీడాకారులు శ్రీనివాసరావును అభినందించారు.

ఘనంగా బొడ్డేడ ప్రసాద్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మునగపాక : వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ జన్మదిన వేడుకలు మునగపాకలో గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండి ప్రసాద్ గృహం వద్దకు అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మెయిన్ రోడ్‌లోని తన క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న ప్రసాద్‌కు మహిళలు పుష్పాలు చల్లి స్వాగతించారు. కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, అభిమానులు కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.

బొడ్డేడ ప్రసాద్‌కు రవికుమార్ శుభాకాంక్షలు

సబ్బవరం : బొడ్డేడ ప్రసాద్‌కు అనకాపల్లి జిల్లా వైసిపి అధ్యక్షులు బూడి ముత్యాలనాయుడు, విశాఖ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్‌తో కలిసి వైసిపి పెందుర్తి నియోజకవర్గం నాయకులు గండి రవికుమార్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు పుష్ప గుచ్ఛం ఇచ్చి, దుశ్శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు యడ్ల నాయుడు, ఐడి బాబు, కరక రాము, గురి శ్రీనివాస్, పైల రామునాయుడు, బత్తిన వెంకట్ పాల్గొన్నారు.

బొడ్డేడ ప్రసాద్‌ను సత్కరిస్తున్న వైసిపి శ్రేణులు

యువతను మోసం చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసగించిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహంకాళి సుబ్బారావు అన్నారు. స్థానిక కోడిగంటి గోవిందరావు భవన్‌లో గురువారం జరిగిన సంఘం జిల్లా మహాసభలో ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ జాడే లేదని, నిరుద్యోగ భృతి ఊసే లేదని, మోడీ ప్రకటించిన రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెద్ద ఎత్తున పెరుగుతుందని, ఇప్పటికైనా కళ్ళు తెరచి వివిధ ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ మాజీ నాయకులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ మోడీ చంద్రబాబు కలిసి నిరుద్యోగులు జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం మాజీ నాయకులు రాజాన దొరబాబు, రామునాయుడు, సిపిఐ నాయకులు కె.సన్యాసిరావు, అప్పలరాజు, రైతు సంఘం నాయకులు అర్జున్ రావు, నరాలశెట్టి సత్యనారాయణ, ఆర్టీసీ రిటైర్ ఎంప్లాయి సంఘం విత్తనాల పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

ఎఐవైఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైంది. జిల్లా అధ్యక్షునిగా వేముల కన్నబాబు, కార్యదర్శిగా వియ్యపు రాజు, ఉపాధ్యక్షులుగా కరక సురేష్, సహాయ కార్యదర్శులుగా జి ఫణీంద్ర కుమార్, డొక్కరి హరీష్, కోశాధికారిగా జి రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా ఎం సత్తిబాబు, బి బాబ్జి, ఎం శివ, సంతోష్, జి చైతన్య ఎన్నికయ్యారు.

అనకాపల్లి ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్ర

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా ఇమేజ్‌ను వైసిపి నాయకులు దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ఆరోపించారు. స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ 7నెలల పాలనలో అనకాపల్లి జిల్లాకు 1లక్ష 80వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, పెట్టుబడుల సాధనలో అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ పాత్ర ప్రముఖమైనదని పేర్కొన్నారు. సీఎం రమేష్‌ని విమర్శించే హక్కు వారికి లేదన్నారు. దీనిని జీర్ణించుకోలేని మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్, కరణం ధర్మశ్రీ ఎంపీపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోట్ని బాలాజీ, గొంతిన శ్రీనివాసరావు, కాయల మురళి, పోలారపు త్రినాధ్, సేనాపతి స్వరూపా, కర్రి బాబి, బొద్దపు ప్రసాద్, కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, పచ్చికూర రాము, ఆనాల తాతిల నాయుడు, బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మపాల మెయిన్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి-చోడవరం రోడ్డులోని మేజర్ పంచాయతీ తుమ్మపాలలో సెంట్రల్ లైటింగ్ పనులు గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు ఆధ్వర్యంలో చేపట్టారు. ఫిబ్రవరి 11న తుమ్మపాల శీగాలమ్మ అమ్మవారి పండుగ నేపథ్యంలో గ్రామ నాయకులు, ఉత్సవ కమిటీ అభ్యర్థన మేరకు ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించినట్టు సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు పేర్కొన్నారు. గ్రామంలో శానిటేషన్, తాగునీరు లీకేజీలు, రిపేరు సమస్యలు పండుగను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ పంచదార్ల కన్నారావు, బొడ్డపాటి రామ్ కుమార్, మాజీ సర్పంచ్ కర్రి బాబి, ఎండిఓ నరసింహారావు, ఈవో ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ చదరం చిన్న, వార్డు మెంబర్లు తర్రా సత్యారావు, కొయ్య భాస్కర్, అంగుళూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

కుంభాభిషేక మహోత్సవాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఫిబ్రవరి 4 నుంచి 8 వరకు జరిగే శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రతిష్ఠ శతజయంతి సహిత మహా కుంభాభిషేక మహోత్సవాన్ని జయప్రదం చేయాలని శతజయంతి ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు కమిటీ చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ గ్రంధి శేష కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుప్రోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉపాధ్యక్షులు రఘురాం జవహర్, సహాయ కార్యదర్శి గ్రంధి మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ చైర్మన్ వెలగా కాశీపతి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి

స్వచ్ఛ భారత్, గాంధీ వేషధారణతో ఆకట్టుకున్న చిన్నారులు

భీమిలి మండలంలో గాంధీకి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-విలేకర్ల యంత్రాంగం

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాలు విశాఖ, అనకాపల్లి జిల్లాలో పలు చోట్ల గురువారం జరిగాయి. గాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సబ్బవరం : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వి.శిరీష కుమారి గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ నళిని, అంగన్వాడీ టీచర్ చిన్నతల్లి, భవిత కేంద్రం ఉపాధ్యాయులు సింహాద్రి, పాఠకులు పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సీతాలక్ష్మి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శంకర్, చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ గణేష్ లెక్కల పాల్గొన్నారు.

కె.కోటపాడు : గాంధీజీ వర్ధంతి సందర్భంగా అయ్యన్న విద్యా సంస్థల ప్రాంగణంలో మహాత్ముని విగ్రహానికి విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం, విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మహాత్మా గాంధీ, క్లీన్ అండ్ గ్రీన్ వాలంటీర్స్ వేషధారణలు చూపరులను ఆలోచింపచేశాయి.

అనకాపల్లి : గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లపురెడ్డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కత్తెర శ్రీధర్, కాళ్ల సత్యనారాయణ, పిఎస్ దత్తు, బాల మురళి, యాదవ్ తుట్టా రమణ, గుణబాబు పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వడ్డాది నాలుగు రోడ్ల కూడలిలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కె.సాంబమూర్తి, ఎల్‌విసి రమేష్, బత్తుల శ్రీనివాసరావు, పి.మంగపతి, పి.నారాయణరావు, పి.రాజు, స్థానిక టిడిపి సీనియర్ నేత దొండా గిరిబాబు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నర్సీపట్నం వాసవి క్లబ్, వనితా క్లబ్ శ్రీ వాసవి కళ్యాణ మండపం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాసవి క్లబ్ నూతన కార్యవర్గం సభ్యులు(పిఎస్‌టిలు) నాళం రమేష్ కుమార్ ,కేదార్ శెట్టి బంగారు శెట్టి, తాటికొండ హేమంత్, పల్లపోతు గణేష్ సహకారంతో పారిశుద్య కార్మికులకు నిత్యావసర సరుకుల కిట్లు అందజేశారు.

స్థానిక సరస్వతి జంక్షన్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి గుడి ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కేతవరపు అయ్యప్ప, సెక్రటరీ రాంబాబు, మండా సతీష్, డివో కె. కనకరాజు , ఆర్ సి కె.వెంకటకృష్ణ, ఆర్ఎస్ సీహెచ్ హరికృష్ణ, జోన్స్ చైర్మన్ ఎస్.లక్ష్మణరావు పాల్గొన్నారు.

పెద బొడ్డేపల్లి రోడ్డులో వైస్సార్ ట్యాంక్ బండ్ వద్ద గాంధీ విగ్రహానికి స్థానిక వైసీపీ పార్టీ నాయకులు నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏకా శివ ప్రసాద్, పెట్ల నాయుడు ,తమరాన శ్రీను, బేతిరెడ్డి విజయ్, శేషు నాయకులు పాల్గొన్నారు

నక్కపల్లి : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం అధికారులు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గాంధీజీ విగ్రహానికి ఎంపీడీవో డి సీతారామరాజు, పలువురు అధికారులు నివాళులర్పించారు.

భీమునిపట్నం : మండలంలోని సింగనబంద పంచాయతీ, కృష్ణంరాజు పేట ప్రాథమికోన్నత పాఠశాలలో మహాత్మా గాంధీకి ఘననివాళులర్పించారు. హెచ్ఎం జి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి మండలి అధ్యక్షులు కెఎన్ఆర్ కృష్ణారావు, గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు తది తరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక బీచ్ రోడ్డు మహాత్మా గాంధీ పార్కులో గాంధీ విగ్రహానికి వైసిపి నాయకులు అలిపిల్లి నరసింగరావు, వి కొండబాబు, కోండ్రు సూరప్పడు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ నివాళలర్పించారు

భీమునిపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మాగాంధీకి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి,

అకడమిక్ కో ఆర్డినేటర్ బి సహదేవుడు, ఐక్యుఎసి కోఆర్డినేటర్ బి ప్రసాదరావు, ఎన్ఎస్ఎస్ పిఒలు ప్రవీణ, ఎస్ అప్పలనాయుడు, శ్రీను, అధ్యాపకులు, విద్యార్థులు నివాళులర్పించారు.

ఆనందపురం : వేములవలస మండల పరిషత్ పాఠశాలలో గాంధీ చిత్రపటానికి పంచాయతీ ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుభాషిణి, టీచర్ కె. ప్రభావతి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : మహాత్మా గాంధీ జీవిత చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మహాత్ముని ప్రస్తావన లేకుండా దేశ చరిత్ర ఉండదని తెలిపారు. గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్.భవానీ శంకర్, ఎఒ ఈశ్వరరావు, వివిధ విభాగాల అధికారులు ఉన్నారు.

జివిఎంసి ప్రధాన కార్యాలయం సమీపంలో సెంట్రల్ పార్కు వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పూలమాల వేసి నివాళ్లర్పించారు. టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ బిపిన్ జైన్, జనసేన ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి, జివిఎంసి అదనపు కమిషనర్లు డివి.రమణమూర్తి, ఎస్ఎస్.వర్మ, యుసిడి పీడీ సత్యవేణి పాల్గొన్నారు.

సీతమ్మధార : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీతమ్మధారలోని ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం ఆవరణలో బాపూజీ కాంస్య విగ్రహానికి సంస్థ డైరెక్టర్లు డైరెక్టర్లు వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్, సిజిఎంలు డి.సుమన్‌కళ్యాణి, బి.అశోక్‌కుమార్, అచ్చి రవికుమార్, జె.శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఫైనాన్స్ డి.చంద్రం మాట్లాడుతూ అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని కొనియాడారు.

సిపిఎం ఆధ్వర్యాన...

దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లిలో రామ కోవెల ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి బిటి దొర, నాయకులు ఈశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

వివాహిత ఆత్మహత్య కేసులో నలుగురు నిందితుల అరెస్టు

కేసు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రావణి

ప్రజాశక్తి-కశింకోట

కశింకోట మండలం వెదురుపర్తిలో వివాహిత సుమ ఆత్మహత్య కేసులో ఆమె తల్లి మిరియాల వెంకయ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు అనకాపల్లి డిఎస్‌పి శ్రావణి తెలిపారు. ఈ మేరకు కశింకోట పోలీస్ స్టేషన్లో గురువారం మీడియా సమావేశంలో కేసు వివరాలను డిఎస్‌పి వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన మిరియాల సుమకు అనకాపల్లి జిల్లా కశింకోట మండలం వెదురుపర్తి గ్రామానికి చెందిన పలివేల కృప సాగర్‌కు 2019లో వివాహమైంది. వివాహ సమయంలో లక్ష రూపాయల కట్నం మరో లక్ష రూపాయలు ఇతర లాంచనాలకు, ఆడపడుచు కట్నంగా రూ.30వేలు ఇచ్చారు. ఈ దంపతులకు నాలుగేళ్లు, రెండేళ్ల వయస్సు గల ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొంతకాలం సజావుగా సాగిన ఈ సంసారంలో అదనపు కట్నం కోసం అత్త, మామ, భర్త, ఆడపడుచుల వేధింపులు ఎక్కువ కావడంతో దఫదఫాలుగా డబ్బులు ఇవ్వడంతో పాటు ఇటీవల రూ.10వేలు ఇచ్చారు. భర్త, అత్త, మామ, ఆడపడుచులు వ్యక్తిగత వేధింపులు ఎక్కువ కావడంతో మనస్థాపానికి గురైన సుమ రెండు రోజుల క్రితం డాబా మీద ఉన్న ఇంట్లో కిచెన్‌లో గల ఐరన్ పైపుకు చీర కట్టి ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఆత్మహత్యపై మతురాలి తల్లి మిరియాల వెంకయ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి భర్త పలివేల కృపసాగర్, మామ అప్పారావు, అత్త పార్వతి, ఆడపడుచు అడ్డాల వసంత అలియాస్ మేరీలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు డిఎస్‌పి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిబిరానికి వెంకటలక్ష్మి ఎంపిక

ప్రజాశక్తి-చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎస్సి రెండవ సంవత్సరం చదువుతున్న సవరాల వెంకటలక్ష్మి జాతీయ సేవా పథకం ఆంధ్ర యూనివర్సిటీ నుండి జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ శిబిరం ఫిబ్రవరి 4 నుండి వారం రోజులపాటు చండీగర్ యూనివర్సిటీలో జరుగుతుందని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ శిబిరంలో తమ సంస్కృతి, సాంప్రదాయాలపై ప్రదర్శనలు ఇస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మిని కళాశాల అధ్యాపకులు పిచ్చమ్మ, మౌల్యాధి అభినందించారు.

నేటి జాబ్ మేళా వాయిదా

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ నెల 31న జరగాల్సిన మెగా జాబ్ మేళా వాయిదా వేసినట్టు టీడీపీ మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాను ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మరల ఎప్పుడు నిర్వహిస్తారన్నది త్వరలోనే తెలియజేస్తామని పేర్కొన్నారు. మండలంలోని నిరుద్యోగ యువత సహకరించాలని కోరారు.

ఉచిత ఇసుకకు వేలం పాట?

ప్రజాశక్తి -కోటవురట్ల:కూటమి ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఉచిత ఇసుక అంటూ ప్రచారం చేసుకుంటున్నా క్షేత్రస్థాయిలో చూస్తే ఉచిత ఇసుకకు గ్రామ అభివృద్ధి కమిటీ పేరుతో వేలంపాటలు నిర్వహిస్తున్నారు. గొట్టువాడ గ్రామంలో గురువారం నిర్వహించిన ఇసుక వేలం పాటలో 18.30 లక్షలకు వేలం పాటను ఓ మహిళ పేరున 62 రోజుల కాలపరిమితికి కైవసం చేసుకున్నట్లు తెలిసింది. గతంలో ఇదే ప్రాంతంలో ఇసుకకు వేలంపాట నిర్వహించారు. అప్పుడు 60 రోజులకు 5.50 లక్షల మాత్రమే పలకగా ఇప్పుడు భారీ ఆదాయం సమకూరినట్లు తెలిసింది. గొట్టువాడ పంచాయతీ పరిధిలో మూడు గ్రామాలకు ఈ ఆదాయన్ని పంచుకుంటున్నట్లు తెలిసింది. గతంలో వేలంపాట దారులు 80 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిసింది. మండలంలో దిగువ ప్రాంతం గొట్టువాడ గ్రామం కావడంతో నదీ ప్రవాహానికి కొట్టుకు వచ్చిన ఇసుక ఇక్కడ ఎక్కువగా నిల్వ చేసుకుంటుంది. ఈ తరుణంలో ఇక్కడ ఇసుకకు ప్రధానంగా నాణ్యతతో పాటు డిమాండ్ కూడా అధికంగా ఉంటుంది. అంతేకాకుండా ఇసుకను ఇష్టారాజ్యంగా పరిమితికి మించి తరలిస్తూ ఉండడంతో భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం లేకపోలేదని పలువురు తెలిపారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోవడం పట్ల పలు సంఘాల నాయకులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

నేడు, రేపు జాతీయ సాంకేతిక సమావేశాలు

ప్రజాశక్తి-కోటవురట్ల: మాకవరపాలెం మండలంలో అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 31న, వచ్చే నెల 1వ తేదీన నిర్వహించనున్న జాతీయ సాంకేతిక సమావేశాలు మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రావు తెలిపారు, సినర్జీ 2025 పేరుతో జరిగే ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.వినూత్న సాంకేతిక నమూనాల ప్రదర్శన, ఉపన్యాసాలు, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రశ్న వినోద పోటీలు, వైజ్ఞానిక విజ్ఞాన పెంపొందించే పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు, పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.

వైద్య శిబిరం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: మండలంలో గబ్బాడ శివారు నెల్లిమెట్ల జంక్షన్లో ధన్వంతరి సహస్రాయు పీఠం వ్యవస్థాపకులు రవివర్మ ఆధ్వర్యంలో గురువారం ఆయుర్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ ఆయుర్వేద క్యాంపుకు నాలుగు జిల్లాల నలుమూలల నుంచి సుమారు 400 మంది రోగులు తరలివచ్చారు. వీరికి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తమరాన నాయుడు బాబు. రాజా పాల్గొన్నారు

నేడు అడవిరాజులబాబు పండగ

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ మండలం ఎర్రవరం గ్రామంలో ఈనెల 31న శ్రీఅడవిరాజులబాబు పండుగను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. పండుగ సందర్భంగా రాజులబాబులను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. సాయంత్రంపలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న అధికారులు

హాస్టల్‌లో పనుల పరిశీలన

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని జోగుంపేట ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్లో జరుగుతున్న ఆధునీకరణ పనులను గురువారం జిల్లా సర్వశిక్షా అభియాన్ ఈఈ నర్సింగరావు, డీఈ సుబ్బలక్ష్మీలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో 19 వెల్ఫేర్ వసతి గృహాలు ఉన్నాయన్నారు. అన్ని హాస్టళ్లలో ప్రస్తుతం ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని, ఫిబ్రవరి నెలాఖరు నాటికి ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యనారాయణ, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

రచ్చబండ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-దుంబ్రిగుడ:మండలంలోని గసభ పంచాయతీ జంగిడివలస గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో రచ్చబండ నిర్మాణం కోసం ఆ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి సునీత గురువారం భూమి పూజ చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రూ2 లక్షలతో రచ్చబండ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు.

ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి : సిపిఎం

మాట్లాడుతున్న రాజేష్

ప్రజాశక్తి- నక్కపల్లి:నక్కపల్లి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మనబాల రాజేష్ కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో నాయకులు బి.రాము అధ్యక్షతన గురువారం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలంలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, నక్కపల్లి 50 పడకల ఆసుపత్రుల్లో రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రాంతంలో జాతీయ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి అనేకమంది గాయాలు పాలవుతున్నారని, క్షతగాత్రులకు స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి, విశాఖపట్నం ఆసుపత్రులకు తరలిస్తున్నారని అన్నారు. నక్కపల్లి ఆసుపత్రులలోనే పూర్తిస్థాయిలో వైద్యం అందే విధంగా ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. నక్కపల్లి జాతీయ రహదారిపై విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మాణం చేపట్టాలని, బీసీ,ఎస్ సి సంక్షేమ హాస్టల్ లకు సొంత భవనాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైలపల్లి లోవరాజు, గొర్ల రమణ, రాయుడు దండుబాబు, మనబాల అప్పలరాజు, యాదగిరి నవీన్, కొర్రా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పశువులకు వైద్య పరీక్షలు

పశుదాన అందజేస్తున్న జడ్పిటిసి రాంబాబు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట :మండలంలోని పి.భీమవరం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన పశు దాణా ప్యాకెట్లను జడ్పిటిసి దొండ రాంబాబు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పినపోలు రామునాయుడు, పశువైద్యాధికారి వాసవి, శిరీష, భాగ్య, వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని అడ్డాం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. కన్నూరుపాలెం పశువైద్యాధికారి డాక్టర్ దయానా 10 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, 53 పశువులకు, 280 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు అందించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్:మండలంలోని మెట్టపాలెం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని గురువారంవేములపూడి పశు వైద్యాధికారి పెట్ల నరేష్ ప్రారంభించారు. 35 పశువులకు గర్భకోశ చికిత్సలు, లేగ దూడలకి నట్టల నిరావరణ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రవి, కృష్ణ, యూనీస్ పాల్గొన్నారు.

చీడికాడ:మండలంలో గుంటి కొత్తూరు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం గురువారం ఖండివరం పశు వైద్యాధికారి గణేష్ రెడ్డి నిర్వహించారు.25 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీకాలను పశువులకు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,పశుసంవర్ధక సహాయకులు గుడివాడ రమేష్ ,మొర్రా శ్రీనివాసరావు, గోపాలమిత్ర వంటాకు నరసింహనాయుడు, చుక్కా రమేష్, కసిరెడ్డి వెంకట్రావు, పాడి రైతులు పాడి ప్రజలుపాల్గొన్నారు.

చీడికాడలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

వైసిపి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ మాజీ మంత్రులు సూపర్ సిక్స్ పథకాలు అమలుకు శుభం కార్డు పలికారని, ఆర్థిక సమస్యల కారణంగా అమలు చేయడం లేదని అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.4000 పింఛన్, వికలాంగులకు రూ.6000 అమలు చేసిందని, ఉచిత గ్యాస్ సిలిండర్లు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సకల రమణమ్మ, ఉపాధ్యక్షురాలు కాయల ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

సాయాన్ని అందజేస్తున్న డిఎస్‌పి

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: పేద విద్యార్థులకు ఎన్నారై వాసవి అసోసియన్(ఎన్ఏ) సభ్యులు అండగా నిలిచారు. విద్యార్థుల చదువులకు కావలసిన ఆర్థిక సహకారంగా గురువారం స్థానిక డీఎస్పీ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. పెనుగొండ మహేశ్వేతకి (ఎంబిబిఎస్ ఫస్ట్ ఇయర్) రూ75000, దంగేటిశర్వాణి (బి.టెక్, ఫస్ట్ ఇయర్) రూ76,500 చెక్కులను డి.ఎస్పీ శ్రీనివాసరావు చేతుల మీదుగా విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై వాసవిఅసోసియేషన్ ప్రతినిధి, ఆర్యవైశ్య మహాసభ స్టేట్ బోర్డు మెంబర్, వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ వెలగా నారాయణరావు, ఆర్యవైశ్య మహాసభ స్టేట్ సెక్రెటరీ సుతాపల్లి శ్రావణ్, జిల్లా వైస్ సెక్రెటరీ, వాసవిక్లబ్ ప్రెసిడెంట్ నాళం రమేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ నాళం కళావతి, సెక్రటరీ కేదారిశెట్టి విజయలక్ష్మి వెంకునాయుడుపేట వార్డుకౌన్సిలర్ పెదిరెడ్ల చింతా తదితరులు పాల్గొన్నారు..

స్టడీ మెటీరియల్ ఇస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి- రావికమతం:మండలంలో మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు విశాఖపట్నంకు చెందిన ప్రభుత్వ మానసిక వైద్య కళాశాల ప్రత్యేక వైద్య నిపుణులు పంచాద నాయుడు స్టడీ మెటీరియల్ను వితరణ చేయగా వీటిని జిల్లా పరిషత్ ఉన్నత ప్రధాన ఉపాధ్యాయులు వంకాయల రామారావు, రావికమతం మండల యుటిఎఫ్ అధ్యక్షులు గంజి నాగేశ్వరరావు, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మినాయుడు, జగన్నాధ నాయుడు చేతుల మీదుగా గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ, రావికమతం మండలానికి చెందిన 25 మంది పదవ తరగతి దివ్యాంగ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ (యు టి ఎఫ్ స్టడీ మెటీరియల్) ను అందజేయడం చాలా సంతోషదాయ కమన్నారు. మండలంలో దివ్యాంగ విద్యార్థులకు దాతలు అన్ని విధాలుగా సహాయ ,సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. పదవ తరగతి స్టడీ మెటీరియల్ వితరణ చేసిన మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక వైద్య నిపుణుల పంచాద నాయుడును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు అప్పలనాయుడు, రమణాజీ ,గోవిందరావు, పాపారావు, సరోజినీ, దివ్యాంగ విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం సెక్షన్ పరిధి నరసింగపల్లి సబ్ స్టేషన్ మెయింటినెన్స్ కారణంగా శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కశింకోట ఈఈ ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె.తుని, చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమ్మదులపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్.పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న ఏనుగుతుని, గొల్లగుంట, జి.భీమవరం, సింగవరం, అచ్చెర్ల, కోత అచ్చెర్ల, మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు.

అరకు చలి ఉత్సవాలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ప్రారంభం - పటిష్టంగా ఏర్పాట్లు - కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-అరకులోయ:అరకు చలి ఉత్సవం 2025 ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ గురువారం డిగ్రీ కళాశాల మైదానం ఉత్సవ వేదిక వద్ద అధికారులతో సమీక్షించారు. జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీలలో చలి అరకు ఉత్సవం ఏర్పాట్లపై అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చలి అరకు ఉత్సవానికి సర్వం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అరకు చలి ఉత్సవంలో గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గిరిజన వంటకాలు, కాఫీ రుచులను పర్యాటకులకు రుచి చూపించాలని చెప్పారు. ట్రాఫిక్ కు ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రదర్శన స్టాల్స్, సౌండ్ సిస్టం, మారథాన్ ర్యాలీ , వాహనాల పార్కింగ్ ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉత్సవం మూడు రోజులు మెరుగైన పారిశుధ్యం పనులు చేపట్టాలని పంచాయతీ విభాగం అధికారులకు చెప్పారు. అంతరాయం లేని విద్యుత్తు సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని చెప్పారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గిరిజన వంటకాలు ఏర్పాటు చేసి విక్రయించాలని సూచించారు. మొబైల్ సిగ్నల్ ఇబ్బందులు లేకుండా వీల్స్ ఆన్ సెల్ఫోన్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. 31న ఉదయం 7 గంటలకు డిగ్రీ కళాశాల నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వరకు తిరిగి డిగ్రీ కళాశాల వరకు మారతాన్ నిర్వహించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్ ,అదనపు ఎస్పీ ధీరజ్, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ లు కె వేణుగోపాల్, జి.డేవిడ్ రాజు,డిఆర్డిఏ పిడి వి.మురళి, గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్‌బి ఎస్ నందు, జిల్లా ఉద్యానవనాధికారి రమేష్ కుమార్ రావు, డిపిఆర్‌ఓ పి.గోవిందరాజులు పాల్గొన్నారు.

స్టాల్స్ ఏర్పాటు

ఉత్సవ ప్రాంగణంలో వివిధ స్టాల్స్ ఏర్పాటు చేశారు. అలాగే ఉత్సవ వేదిక సరికొత్త హంగులతో ముస్తాబవుతుంది. 31 న ఉత్సవ్ ప్రారంభం సమయంలో సర్వం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదర్శించారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయిందని అధికారులు తెలిపారు. పద్మాపురం గార్డెన్లో ఫ్లవర్ షోను నిర్వహిస్తున్నారు. ఇక్కడికి సమీపంలోని వజ్రాల కొండ సమీపంలో హెలిపాడ్ వద్ద నుంచి హెలి రైడ్ నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవంలో గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో పాటు హెలి రైడ్, పారా గ్లైడింగ్, ఫ్లవర్ షో, హార్ట్ హెయిర్ బెలూన్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే హెలి రైడ్ ప్రారంభం కావడంతో పర్యాటకులు ముందుగానే టికెట్లు తీసుకుని ఆకాశంలో విహరిస్తు అనుభూతిని పొందుతున్నారు. ఉత్సవ నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు వీలుగా అల్లూరి జిల్లా ఎస్పీ నేతృత్వంలో స్థానిక సిఐ, ఎస్ఐలు ప్రత్యేక పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ కోడ్ అమల్లో ఉన్న దష్ట్యా మంత్రులు ఇతర నిధుల సందడి లేకపోవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. శుక్రవారం నుంచి ఉత్సవ్ ప్రారంభిస్తున్నప్పటికీ గురువారం రాత్రి నుంచి ప్రాంగణమంతా కలకల లాడుతుంది.

సిద్ధం చేసిన సభా వేదిక

నిరసన చేపడుతున్న నాయకులు, ఆదివాసీలు

ఉపాధి కల్పించాలి

- ఆదివాసీల వినూత్న నిరసన

ప్రజాశక్తి-రోలుగుంట:జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా రోలుగుంట మండలం ఎంకే.పట్నం పంచాయితీ పెద్దపేటలో ఆదివాసీలు గురువారం వినూత్న నిరసన చేపట్టారు. తమకు ఉపాధి కల్పించండి అంటూ వేడుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే.గోవిందరావు మాట్లాడుతూ, గ్రామంలో 60 కుటుంబాలకి జాబ్ కార్డులు కలిగి ఉన్నామన్నారు. గ్రామంలో నేటికీ పని కల్పించలేదన్నారు. పంచాయతీ కేంద్రానికి రాను పోను ఏడు కిలోమీటర్లు నడిచి వెళ్తే గాని పని ఇవ్వడం లేదని, ఈ విషయం పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. దీంతో వలసలు పెరిగి పోతున్నాయన్నారు.ఇప్పటికైనా పని కల్పించకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పనిముట్లు పట్టుకొని ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, పోతు నాయుడు, కె.శ్రీను, నరసింహమూర్తి, ఝాన్సీ, సత్యవతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

ఉపాధి హామీతో గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి -రావికమతం:మండలంలోనివేడివాడ, పి.పొన్నవోలు గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను అనకాపల్లి క్లస్టర్. ఉపాధి హామీ ఎపిడి మణికుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అనకాపల్లి క్లస్టర్ పరిధిలో పరవాడ, రావికమతం, సబ్బవరం, కసింకోట, మునగపాక, అనకాపల్లి మండలాలు ఉన్నాయన్నారు. క్లస్టర్ పరిధిలో 6 మండలాల్లో రోజుకి 24,822 పని దినాలు కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం 13,388 పని దినాలు కల్పించడం జరిగిందన్నారు. వచ్చే సోమవారం నాటికి 24,822 పని దినాలకు పైగా పని కల్పించాలని లక్ష్యం పెట్టుకున్నామన్నారు. రావికమతం మండలానికి రోజుకు 8,400 పని దినాలు కల్పించాలని లక్ష్యంగా తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం 3,700 పని దినాలకు చేరుకున్నామన్నారు. వచ్చే సోమవారం నాటికి 8,400కు పైగా పని దినాలు చేరుకునే దిశగా జరిగిందన్నారు. అనకాపల్లి క్లస్టర్లో 40 వేల మంది ఉపాధి కూలీలు ఉండగా వారిని 1000 శ్రమ శక్తి సంఘాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క శ్రమశక్తి సంఘానికి 25 నుంచి 50 మంది వరకు సభ్యులు ఉండాలని తెలిపారు. అనకాపల్లి క్లస్టర్లో 152 గ్రామాలలో గ్రామానికి రెండు పశువుల షెడ్లు ల చొప్పున 304 షెడ్లను జూన్ నెల ఆఖరుకు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. మట్టి రోడ్డు, చెరువుల పూడిక తీత, సిసి రోడ్డు, సీసీ డ్రైన్లు, గడ్డి పెంపకం, అవెన్యూ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్, హార్టికల్చర్ మొదలగు పనులను గ్రామాల్లో చేపట్టడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు గ్రామాలలో ఉన్న ఉపాధి కూలీలందరికీ పని కల్పించే విధంగా ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కాశి, టి ఏ లు కొండ జి, రమణ, బైరాగి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అక్షర వెలుగులు నింపాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : గ్రామాలలో అక్షర వెలుగులు నింపాలని ఎంపీడీవో ఎంవి సువర్ణరాజు అన్నారు. వెలుగు ఏపిఎం ఎస్. ప్రభాకరరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వెలుగు యానిమేటర్ల (విఓఎ)కు ఉల్లాస్ కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ఒక విఓఎ 10 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి డి.లక్ష్మీనారాయణ, వెలుగు సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని నిరక్షరాస్యతతో ఉన్న వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దటమే ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో పి.పద్మజ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉల్లాస్ రెండో విడత శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో మహిళా సమైక్య సంఘాల నుండి 49 మంది వాలంటీర్ టీచర్లను ఎంపిక చేశామన్నారు. ఈ సందర్భంగా 49 సెంటర్లకు ఒక్కొక్కరికి మెటీరియల్‌కు 400 రూపాయలు చొప్పున పంపిణీ చేశారు. పెన్నులు, పుస్తకాలు తదితర సామగ్రి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సిహెచ్ శ్రీనివాసరావు, ఈఓఆర్డి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న రాజేంద్ర సింగ్, నాయకులు

తీరంలో మృతిచెందిన తాబేళ్ల పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని రాజయ్య పేట శివారు బోయపాడు సముద్ర తీరంలో మతి చెందిన తాబేళ్లు గురువారం వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి రాజేంద్ర సింగ్, జనసేన పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బొలిశెట్టి సత్యనారాయణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి తదితరులు పరిశీలించారు. రసాయన వ్యర్థాలు సముద్రంలో కలవడం వల్ల తాబేళ్లు మత్యువాత పడుతున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డస్ట్‌బిన్ల పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ:పంచాయతీని పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామస్తులు సహకరించాలని గొలుగొండ మండలం లింగంపేట సర్పంచ్ తోకల సంతోష్ కుమార్ కోరారు. గురువారం పంచాయతీ ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసేందుకు వీలుగా డస్ట్ బిన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ప్రజలు చెత్తను రోడ్లపైకి వేయకుండా పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు రమణ తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న సర్పంచ్

నేడు విశ్వనాథ శ్రీనివాస్ ప్రసాద్ ఉద్యోగ విరమణ

- ఉత్తమ టీచర్‌గా రెండు సార్లు ఎంపిక

ప్రజాశకి-రోలుగుంట:రోలుగుంట మండలం వి.శరభవరం ఎంపీయూపీ పాఠశాలలో పని చేస్తున్న ఆకుండి విశ్వనాథ శ్రీనివాస్ ప్రసాద్ సెకండ్ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్నారు. ఆయన ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ప్రసాద్ 1990 మార్చి 1వ తేదీన అప్పటి ఎలిమెంటరీ పాఠశాలగా కొనసాగుతున్న వి.శరభవరం పాఠశాలలో మొదటిసారిగా పోస్టింగ్‌లో చేరారు. అక్కడ తొమ్మిది నెలలు పని చేశారు. మండలంలో వైబి.పట్నం బదిలీ అయ్యారు. కొన్నాళ్ళ పని చేసి రత్నంపేట బదిలీ అయ్యారు. రత్నంపేట శివారు గంగవరం, కొంతలం, వడ్డిప ఎలిమెంటరీ పాఠశాలల్లో పని చేశారు. ఆయన 2015లో వి.శరభవరం పాఠశాలలో మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. 2023లో ఇదే పాఠశాలలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అప్పటి జిల్లా కలెక్టర్ రవిపటాన్‌శెట్టి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆయన విద్యాభ్యాసం విజయనగరం మహారాజు హైస్కూల్‌లో, ఎంఆర్ కళాశాలలో బీఎ వరకు చదివారు. అనంతరం బందరు మచిలీపట్నంలో బీఈడీ చేశారు.రోలుగుంట మండలంలో 35 ఏళ్ల పాటు ఉపాధ్యాయునిగా ఎంతో అంకితభావంతో పని చేశారు. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం వి.శరభవరం పాఠశాలలోనే ప్రసాద్ పదవీ బాధ్యతలు చేపట్టడం, పదవీ విరమణ చేయడం విశేషం. అలాగే జిల్లా స్థాయిలో అవార్డులు, ఒకే పాఠశాలలో గుర్తింపు పొందటం ప్రత్యేకతగా చెప్పక తప్పదు. విరమణ పొందుతున్న ఈయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

భార్యతో విశ్వనాథశ్రీనివాస్ ప్రసాద్

పింఛనుదారులతో మర్యాదగా మెలగండి

ప్రజాశక్తి -నక్కపల్లి:ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ చేసే సమయంలో పింఛన్ దారులతో మర్యాదగా మెలగాలని ఎంపీడీవో డి సీతారామరాజు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం పింఛన్ పంపిణీ చేసే అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 1న ఉదయం ఐదున్నర గంటలకు పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించేందుకు లాగిన్ అవ్వాలని సూచించారు. అన్ని సచివాలయం, క్లస్టర్ పరిధిలో ఉదయం 6 గంటలకు తప్పనిసరిగా పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పింఛన్ పంపిణీ చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పింఛన్ పంపిణీ ప్రారంభించిన వెంటనే లొకేషన్ ఫోటోలు ఎంపీడీవో గ్రూపులో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఇఓపిఆర్ డిఎం శ్రీను, ఏపిఎం శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ జగన్, మూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ సీతారామరాజు